PR PROFESSIONALS
*Race for Excellence*

As a part of our social initiatives, the South Chapter of PR Professionals did a survey and presented the success story to Nalgonda District Collector Gaurav Uppal Garu, who had given his support and guidance for this Action plan.

PRP-Team members, Pullarao, Nagaraju, Shivaram and Sharma came forward to Give Solution for de-Flouride Water, with the help of machinery and have done a wonderful job by addressing the core issues of the society.

We are proud to share that the survey included various stakeholders to contribute and eradicate the issues like Flouride and prepared the action plan, which hogged the headlines in almost all the newspapers there.

# ఫ్లోరైడ్ గ్రామాల్లో ఢిల్లీ బృందం పర్యటన

మర్రిగూడ : మండలంలోని ఫ్లోరైడ్ పీడిత గ్రామాల్లో శనివారం ఢిల్లీకి చెందిన పీఆర్ ప్రొటేషన్ సంస్థ సభ్యులు పర్యటించారు. మండలంలోని ఖుదాభక్షపల్లి, వట్టిపల్లి గ్రామాల్లో వారు పర్యటించి ఫ్లోరైడ్ బాధితులను కలుసుకున్నారు. బాధితుల ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని నీటిని పరిశీలించారు. కార్యక్రమంలో ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్, ఫ్లోరోసిస్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సద్గురు ప్రసాద్, శంకర్, సంస్థ సభ్యులు శివరాం, నాగరాజు, శర్మ తదితరులు ఉన్నారు.



ఫ్లోరైడ్ బాధితులతో మాట్లాడుతున్న సభ్యులు

నల్లగొండ

Sun, 12 February 2017
epaper.namasthetelangaana.com//c/16797628

# ఫ్లోరోసిస్‌పై ఢిల్లీ బృందం అధ్యయనం

**మనతెలంగాణా / మర్రిగూడ :** టిఆర్ ప్రొఫెషనల్ న్యూఢిల్లీ బృందం వారు శనివారం మండలంలో తాగునీరు, ఆరోగ్యం, ఫ్లోరోసిస్‌పై కోదాభాక్షిపల్లి, శివన్నగూడ, వట్టిపల్లి, నాంపల్లి మండలంలోని నేరళ్ళపల్లి, క్షేత్రస్థాయిలో ఫ్లోరోసిస్ బాధితులను పరిశీలించి జిల్లా కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్‌తో చర్చించి ఈ విషయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేధిక పంపిస్తామని తెలపారు. జిల్లాలో ఫ్లోరోసిస్ సోలార్ పవర్‌ప్లాంట్లను మొదటగా రెండు గ్రామాలలో పెట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, పుల్లారావు, శర్మ, శివరాం, డిఎఫ్ఎంసి ప్రాజెక్టు అధికారులు శంకర్‌బాబు, సద్గురుప్రసాద్, ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్ తదితరులు ఉన్నారు.



Sun, 12 February 2017
epaper.manatelangana.news//c/16797725

PR PROFESSIONALS
Race for Excellence

# ఫ్లోరైడ్‌పై న్యూఢిల్లీ బృందం అధ్యయనం



అంశల స్వామితో మాట్లాడుతున్న న్యూఢిల్లీ బృందం సభ్యులు

## ● మర్రిగూడ, నాంపల్లి మండలాల్లో పర్యటన

**మర్రిగూడ:** ఫ్లోరైడ్ పీడిత ప్రభావిత ప్రాంతాలైన మర్రిగూడ, నాంపల్లి మండలాలలో శనివారం న్యూఢిల్లీకి చెందిన పీఆర్ ప్రొవిషనల్ న్యూఢిల్లీ బృందం సభ్యులు పర్యటించారు. మండలంలోని కుదాబాక్షుపల్లి, శివన్నగూడ, వట్టిపల్లి, నాంపల్లి మండలంలోని నేరేళ్లపల్లి గ్రామాల్లో పర్యటించి ఫ్లోరైడ్ బాధితుల స్థితిగతులను, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫ్లోరైడ్ నీటి నమునాలను సేకరించి వాటిలో ఉన్న ఫ్లోరైడ్‌పై అధ్యయనం చేసి బాధితులతో మాట్లాడారు. సమస్యలపై కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్‌కు ఫ్లోరైడ్‌పై నివేదిక అందజేస్తామని తెలిపారు. రాజస్థాన్‌లో సోలార్ వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటు చేసిన విధంగా ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల్లో కూడా అలాంటి వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ అధ్యయనంలో ఎస్ఎన్‌సి ప్రాజెక్టు కోఆర్డినేటర్ బి. శరత్ బాబు, సద్గురు ప్రసాద్, సభ్యులు నాగరాజు, పుల్లారావు, శివరాం, శర్మ, ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్ ఉన్నారు.



తిరుపతమ్మతో మాట్లాడుతున్న బృందం సభ్యులు

ఆంధ్రజ్యోతి Sun, 12 February 2017
epaper.andhrajyothy.com//c/16797663